# Sista Velugu

"The Voice of Sistakaranams"

శిష్ట వెలుగు (శిష్ట కరణాల స్వరం)

*Quarterly Bilingual Newsletter of All India Pravasandhra Sista Karana Association*

**Issue - 2A** | *In House Circulation with Sistakaranam Community only* | **15th August**


# 75th Independence Day special

## *IMPULSE TO MARK INDEPENDENCE DAY*



*By B. Ramesh Chandra Patnaik*
*President AIPSKA*

The turn of new era of post Pandemic has brought in its wake a new dawn, a brighter faces, higher hopes and soaring dreams. We all have entered the post Pandemic period with a revitalised vigour, vitality, and strength.

AIPSKA though scheduled many events just before the stroke of 2nd wave of Covid, have to stall the programme at its peak hour in adherence to the Govt. orders to lockdown, looking at the severity of the situation.

This has really disturbed many enthusiastic budding talents who took part in the activities of AIPSKA in the curtaining events.

But soon after returning to normalcy, we have ventured to publish our 2nd issue of SISTA VELUGU NEWS LETTER in July 2021, which was over due. In spite of lot of constraints and limited resources, the SVNL was quickly reshaped with hurriedly and compiled news reports and other publishing material available at hand. We could not increase the pages to make it more reading worthy. Some very important events/reports of various activities, conducted on the eve of lockdown, couldn't be covered there in due to communication gap.

AIPSKA is supported by a very learned team of Executive Committee who inspired us to publish a special issue to mark the 75th Independence Day 2021, as this, in real sense a "True Independence" after Covid tremors and turmoils.

We are trying our best to compile the special issue to dedicate it to our strong team of mentors who toiled day and night during Pandemic Lockdown periods and very talented participants who made the activities Jubliant to keep up the morale of our Community by organising various events, quizzes etc. Besides organising a soul touching event JEEVANA TARANGALU to pay our touching and tearful tribute to many of our relatives who choose to settle in their heavenly abode.

At AIPSKA we aim at creating a domain in which participants of various programmes continually deepen their understanding of self and acquire the ability to make a more meaningful contribution in the unfolding of the world around.

Let all of us in the AIPSKA commune salute heartfully those who laid their precious lives for the cause of "INDEPENDENT INDIA" and also all our respected Corona warriors who made our lives living worthy to breath fresh air to mark this "Independance Day 2021".

## MESSAGE FROM GENERAL SECRETARY, AIPSKA



*By B. Hari Mohan Patro*
*General Secretary, AIPSKA*



Dear Relatives,

Wishing you all a Happy 75th Independence Day!!

It is great to note, this year, the theme of the celebrations marked as "Nation First, Always First"

As we all know, India achieved independence from British Rule on 15th Aug,1947. This year marks the 75th anniversary of the culmination of our freedom struggle.

As we recall the occasion, it is pertinent to take a look at the history and significance of this date. The British had ruled over India for almost two centuries. But the Indian independence movement had gained strength for years, with the demand of "Poorna Swaraj" or complete independence from colonial rule, echoing in the streets. The emergence of leaders such as Mahatma Gandhi, Jawaharlal Nehru, Sardar Vallabhbhai Patel, Netaji Subhash Chandra Bose and many other freedom fighters gave power to the freedom struggle. On 15th Aug,1947, as India transitioned into an independent nation, the first prime minister of the country, Jawaharlal Nehru addressed the nation and unfurled the Indian Tricolor at the Red fort. Since then, the tradition has continued.

On the eve of 75th Independence Day, AIPSKA is organizing virtual events viz. GANA SAGARIKA, DRAWING COMPETITION etc. However, celebrations would keep toned down due to the ongoing coronavirus pandemic.

As our flag flies in the wind today, let we all take a moment to savor truly what freedom is and at what cost it came.

Once again Happy Independence Day! Stay home Stay safe.

Jai Hind!!!


## DISCLAIMER

AIPSKA is a Welfare organisation to serve Sistakaranam community settled in different parts of India and abroad. The News Letter SISTA VELUGU is a Voice of Sistakaranam families to know each other better and communicate free of cost within community. The content published therein is purely about our welfare activities and to protect our rich traditional value systems like festivals, rituals, history and community development activities. We own the rights and any one copies and publishes its content will be legally liable to be sued. This issue is printed and published by Editor in Chief - Shri.Hari Mohan Patro and News letter designed by Associate Editor- Shri. B. Shashank and Rashmi. For more details please reach out to Managing Editor- Shri Chowdari Prasad Email id : chowdarip@gmail.com | Contact Number :9482549472/ 9242124642.

# సన్మానాలు సత్కారాలు



## శ్రీ డబ్బీరు గోవింద రావు గారికి అరుదైన సన్మానం

శ్రీకాకుళం జిల్లాలో సుమారు 57 గ్రంధాలయాలను స్థాపించి "బ్రేవో బుక్స్ అఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్" ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు శ్రీ తమ్మినేని సీతారాం గారి చేతులు మీదగా అందుకున్న శ్రీ డబ్బీరు గోవిందా రావు గారికి అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ అభినందనలు తెలియ జేయుచున్నది. ఇటువంటి ఇంకా ఎన్నో అరుదైన సర్టిఫికెట్లు, సన్మానాలు, బహుమతులు పొందాలని అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ ఆశిస్తుంది.



[డాక్టర్ రఘుపాత్రుని భీమారావు గారి సౌజన్యంతో ], భువనేశ్వర్

## శ్రీ కుప్పిలి అమృత రావు గారికి భువనేశ్వర్ శిష్టకరణ అసోసియేషన్ కార్యనిర్వాహక సంఘ సభ్యులు ఘన సన్మానం

గత నెల జూలై 25 వ తేదీన (ఆదివారం) శ్రీ కుప్పిలి అమృత రావు గారికి భువనేశ్వర్ శిష్టకరణ అసోసియేషన్ కార్యనిర్వాహక సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రఘుపాత్రుని భీమారావు గారి చేతులు మీదగా ఒక జ్ఞాపికను అమృత రావు గారికి అందజేయడం జరిగింది. అమృత రావు గారు భువనేశ్వర్ శిష్టకరణ సంఘం కోశాధికారిగా తమ వంతు సేవలను చాల కాలం వరకు అంద జేసేరు. ఉద్యోగ రీత్యా తనకు కాకినాడ బదిలీ చేసి, తక్షణమే ఉద్యోగంలో చేరమని ఆయనకు కంపెనీ అధిష్టానం ఉత్తర్వ్యాలు జారీ చేయడం జరిగింది. హుటా హుటీగా బయలు దేరి ఉద్యోగంలో ఆయనకు జాయిన్ కావలసి వచ్చింది. సభ్యులు మాట్లాడుతూ శ్రీ అమృత రావు గారి సేవలను కొని ఆడే సన్మాన సభా కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ ఆర్. భీమారావు గారు దంపతులు, కార్యదర్శి శ్రీ జక్కువ చక్రపాణి గారి దంపతులు, కోశాధికారి శ్రీ ఆర్ .గోవిందరావు గారు మరియు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ హరి మోహన్ పాత్రో గారు హాజరైనారు. అంతటితో సన్మాన కార్యక్రమం ముగిసింది.

(ప్రత్యేక ప్రతినిధి ద్వారా సేకరించిన సమాచారం)




## కళారత్న శ్రీ పక్కి రవి శేఖర్ సత్యనారాయణ మూర్తి గారికి అభినందన మందారాలు.

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ సాహిత్య వేదిక సభ్యులు, సాహితీ ప్రియులు, కవి వర్యులు, సాహిత్య సేవకులు మరియు సాహిత్య పోషకులు శ్రీ పక్కి రవి శేఖర సత్యనారాయణ మూర్తి గారికి సంగాం బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ, సంగాం అగ్రహారం వారు తాను చేస్తున్న తెలుగు సాహిత్య సేవలను గుర్తించి "కళారత్న " బిరుదును 24.7.2021 వ తేదీన ప్రదానం చేసిన శుభ సందర్భంలో శ్రీ పక్కి రవి శేఖర సత్యనారాయణ మూర్తి గారికి అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఇలాంటి ఎన్నో బిరుదులు ఆయన స్వంతం చేసుకోవాలని కోరుతుంది. విజయీ భవ:



శ్రీ కుప్పిలి భీమేశ్వర రావు గారి పదవీ విరమణ శుభ సందర్భంలో అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఆయన విశ్రాంత జీవిత ప్రయాణం సుదీర్ఘం కావాలని మరియు ఆనందంగా, ఆరోగ్యవంతంగా తనకుటుంబంతో కొనసాగాలని కోరుకొంటుంది. తన విశ్రాంత జీవితంలో చక్కని కవితలు వ్రాస్తూ , అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ సాహిత్య వేదికకు మరియు కలం స్నేహితుల కళా వేదిక కు సేవలందించాలని కోరుకొంటున్నాం.

## *LOOKING BACK, LOOKING AHEAD FOR A NEW INDIA*



*By Dr Chowdari Prasad, Bangalore*

**On August 15, 2021 India will enter the Year of Diamond Jubilee of independence. We got freedom in 1947, after British Rule for about two centuries. India made rapid strides in Agriculture (Primary), Industry (Secondary) and Services (Tertiary) Sectors. Its population is 1.38 billion now, out of a total world's size of 7.80 billion, and New Delhi as Capital city, the two apex Houses of Representatives, Lok Sabha and Rajya Sabha led by the President, Vice President, Prime Minister, Speaker and Council of Ministers all elected by the Citizen in a democratic process. An independent judiciary in the Supreme Court and highly professional bureaucracy support the governance of India. A large network of Indian Railways and other transport organisations, roadways, airways, etc connect all corners of the country.**

**India suffered several foreign invasions like Moghuls, Britishers, French, Dutch and Portuguese. Freedom struggles were peacefully led by tall leaders like Mahatma Gandhi ji, Netaji Subhash Chandra Bose, Jawaharlal Nehru, Sardar Vallabh Bhai Patel, Tilak, Savarkar, Kamarajar, Jhansi Rani and others. Quit India Movement of 1942 was the last fight to yield results. India experienced attacks on the border from Chinese (1962), Pakistan (1965, 1971 and 1998) on an ongoing basis. Today, the country is administered with 28 States and 8 UTs. Indian Constitution was framed on January 26, 1950 by Dr. BR Ambedkar. It has religions of Hindus (80%), Muslims (14%), Christians (2.3%), Sikhs (1.72%), Buddhists (0.70%) and Jains (0.37%). Hindi is the National Language. India's Literacy Rate is at 74.4%, (Males 82.14% and Females 65.46%).**

**India is endowed with natural resources like Coal, Iron, Manganese, Mica, etc. The major rivers are Ganga, Yamuna, Saraswathi, Cauvery, Brahmaputra, Krishna, Godavari, Mahanadi and others. The country is an Agrarian Economy, but over the years, concerted efforts were made to enhance the contribution of industry and services Sectors. The country was led by illustrious Prime Ministers like S/Shri Nehru, Sastri, Smt. Indira, Rajeev, PV Narasimha Rao, Vajpayee, Dr Manmohan Singh and now Narendra Modi Ji. President of India is the Head of State and First Citizen as also heads the three Defence Services. Fourteen Eminent Statesmen like S/Shri Rajendra Prasad, Radhakrishnan, VV Giri, Zakir Hussain, Sanjiva Reddy, Zail Singh, APJ Abdul Kalam, Smt Pratibha Patil, and now Shri Ram Nath Kovind Ji adore the position.**

**Remarkable level of development of industry and agriculture were achieved through 12 Five Year Plans from 1951 under the aegis of Planning Commission of India (now called as NITI Ayog). Setting up of national institutions like IFCI (1948), RBI (1934/1948), SBI (1955), LIC and GIC (1956), ICICI (1956), IDBI (1964), DICGC (1964), NABARD (1982), SIDBI (1992), besides EXIM Bank, ECGC, BSE/NSE, SEBI, NSDL, CDSL, CRISIL, ICRA, CARE, FCI, ISRO, DRDO, IITs, NIITs, IIMs, etc led to transforming India in to a formidable progressive country to become an Emerging Economy. Having achieved commanding heights in several fields like Science & Technology, Industrial Production, Infrastructure, Irrigation, Education, Exports, etc., India is looking forward to scale up in 2022 and attain a level of 5 trillion Dollars economy. Let us all re-dedicate in the Nation Building process dreamt by our Father of Nation.**

## "అందాల వేదిక"



వాడాడ ఉమామహేశ్వర్ రావు,
ఖరగపూర్

**అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ వేదిక**

**విద్యార్థుల కోసం విలువైన "విజ్ఞాన వేదిక"**

**ఉపాధ్యాయులు సంచలించు జ్ఞాన వేదిక**

**కవులను వెలుగులోకి తెచ్చు"సాహితీ వేదిక"**

**కళాకారులకు అవకాశ మిచ్చు "కళా వేదిక"**

**గాయకులను ప్రోత్సహించు సంగీత వేదిక**

**నృత్య కళాకారులను గుర్తించే వేదిక రాధిక**

**త్వరలోనే వస్తున్నది, బాలులకై బాల వేదిక**

**ప్రతి రోజూ కవుల కవితల ప్రవాహపు హోరు,**

**పరుగులు తీస్తున్న విజ్ఞాన వేదిక జోరు,**

**ఆన్లైనులో జరుగుతున్న కార్యక్రమాల తీరు,**

**"శిష్ట వెలుగు"త్రైమాసిక పత్రిక స్వరం మీరు,**

**జగమంత శిష్టకరణాల కుటుంబం మనది,**

**జగ మెరిగిన కరణాల శ్రేష్ఠమైన జాతి మనది.**

**పొగడరా! నీ జాతి వైభవాన్ని,చాటి చెప్పారా,**

**నీ జాతి సౌరభాన్ని,శిష్టకరణ జాతి సుఖ్యాతిని.**

# సన్మానాలు సత్కారాలు



## అలుపెరుగని సైనికుడు

ఓ బి సి సాధనయే తన ధ్యేయంగా చేసుకొని సుమారు 15 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్న ఓ బీ సీ ఉద్యమకారుడు శ్రీ పొలమహంతి ఉమామహేశ్వర రావు గారు మరియు ఆమె సతీమణి శ్రీమతి పో లుమహంతి సుజాత గారు మాడుగుల మొద కొండమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న పిదప శిష్ట కరణాలతో ఒక సమావేశం ఏర్పరచి ఓ బీ సీ గురించి ఆయన ప్రస్తావించారు. తాను ఓబీసీ వచ్చే వరకు పోరాటం సాగిస్తానని ఆయన స్పష్టం చేసేరు. శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారికి ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ అప్పలరాజు గారు జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

### ప్రముఖ డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు గారికి "కరోనా వారియర్ అఫ్ ది ఇయర్ 2021" పురస్కార ప్రదానం మరియు ఘన సన్మానం.

ప్రముఖ వైద్యులు, విశాఖపట్నం వాస్తవ్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు గారికి "కరోనా వారియర్ అఫ్ ది ఇయర్,2021 పురస్కారం లభించినందుకు యావత్ శిష్టకరణ జాతి హర్షాన్ని వ్యక్తం చేస్తుంది. విశాఖపట్నం "న్యూ హోప్ ఫౌండేషన్ " వారు అన్ని విభాగాల నుండి కరోనా యోధులందర్నీ గుర్తించి, విశాఖపట్నం మేయరు శ్రీమతి గోలగాని హరి వెంకటి కుమారి గారి చేతులు మీదుగా సన్మానాలు జరిపించారు.



ఈ పురస్కారంతో సహా సన్మానితులకు శాలువాలు కప్పి, ప్రసంశా పత్రాల్ని, జ్ఞ్యాపికలను కూడా అందజేసేరు. డాక్టర్ సురేష్ బాబు గారు ఒక వైద్యునిగా సమాజంలో పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తి. కరోనా కాలంలో కూడా కరోనా బారిన పడిన రోగులకు తమ వంతు సేవలందించారు.

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ డాక్టర్ సురేష్ బాబు గారికి అభినందనలు తెలియ జేయుచున్నది.

# *APPLAUSES*



*P. Akhil*

**ALL INDIA PRAVASANDHRA SISTAKARANA ASSOCIATION proudly introduces its Young, Dynamic, Energetic, Gorgeous Graphic Designer and 3 D Animator whose incessant efforts could be able to release our SISTA VELUGU, 2 & 2A issues within a time frame of five days. Akhil is still a student and he is also a good sports man. He is a good Football player. Akhil has represented at JNTU Inter College Football tournament from Kakinada. He is also associated with many local Associations. He always likes to keep himself busy. He is an optimist.**

**All India Pravasandra Sistakarana Association wishes " Akhil " a bright future and a great success in life.**

# AIPSKA PRESENTS VIGYANA VEDIKA

As human beings, we all share similar sorrows, similar hopes, and similar potential. The Covid-19 pandemic has reminded us how interdependent or connected we are with each other.

While Covid-19 has forced us to adopt the cocooning lifestyle, parents all over the world are constantly worried about how to keep their kids engaged. Children are in a vulnerable stage where they can neither go out for entertainment nor they can attend schools physically. The only option they have is, 'Study from Home'. Our team at **All India Pravasandhra SistaKaranam Association** planned an online activity named '**Vigyana Vedika**'. For this, our team collected a list of youth from our community all over India, created a WhatsApp group, and started multiple activities in order to keep everyone connected and active. Our team continuously posted informational posts related to general knowledge, health, history, and more. Time-to-time several quizzes are being organised, in which our young friends are actively participating. Here is a sneak peek into the entire affair.

## Our team



**Mr. B. Shashank, Gujrat**



**Mrs. Rajeshwari Patro, Chhattisgarh**



**Mrs. Chandana Priya, Chattisgarh**



**Mrs. B. Rashmi, Gujrat**



**Mrs. Lata Choudhari, Telangana**

Under the guidance of Mrs. Rajeshwari, our team has been engaged in conducting different kinds of fun activities and quiz competitions throughout the day. She has allotted different segments within the team members. Keeping in mind, the current stay-at-home situation, she also shares interesting health and hygiene tips time-to-time.


*Read this to know more about how we have started this chain.*




Our team member **Mrs. Rashmi, from Ahmedabad, Gujarat**, keeps the participants busy with general knowledge questions, and mental mathematics queries. She has been actively posting sports and health related tips which not only keeps our participants busy but also helps in gaining knowledge.



**Mrs. Chandana Patnaik, from Raipur, Chhattisgarh,** has been sharing some amazing facts related to Mother India, in her segment, 'Incredible India'. Informative facts such as hidden secrets of the Skeleton Lake located in Uttarakhand, Indian who created the world's first Bongo Guitar, etc were shared by her. She continues to share visual quiz that helps participants in improving their cognitive skills and memory power




**Mrs. Lata Choudhary, from Hyderabad,** keeps the participants hooked with tricky brain teaser quizzes daily. She has been actively organising 'night wizards'. She also shares some interesting facts related to India.

The AIPSKA team has planned this activity to bind all the threads of our community together. And we are glad that members from all over India are joining us to bring this dream to reality. Around 50+ people have registered with us during this event till now. We highly appreciate the attentiveness of all the participants. Here is a list of winners who have scored the highest points during all these days….

# *TOPPERS OF JULY 2021*


Tanishq Chandra


Vivekananda Patnaik


Pulakit Patro


Mrs. D. Anuradha


Chandana Patnaik


Tanisha Patnaik


D. Shilpa


Mrs. P. Raga Chandrika

Dear AIPSKA members,

Congratulations to all the contestants who participated in the first edition of 'Vigyana Vedika' 2021. We would like to thank all the participants for their enthusiastic participation as well as all the people who took efforts in making this a grand success. We hope this experience helps you stay connected with our community. Stay tuned for upcoming events with sheer number of participations. Spread the word with other relatives and friends of our community. Let us bind all the threads together and build a strong, successful community.



# "జీవన సంధ్యా రాగం"

శ్రీమతి మంత్రి సంధ్యా రాజ్

జాతి ఆణిముత్యం శ్రీమతి మంత్రి సంధ్యా రాజ్ గారు. చదువులో సాక్షాత్తు సరస్వతి దేవి, చక్కని సంస్కారం, పెద్దలంటే అపారమైన గౌరవం, చక్కని భాష, చక్కని మాట, చక్కని కంఠ స్వరం, మూడు భాషలలో అనర్గళంగా మాట్లాడడమే గాక ఆ భాషలలో కవితలు, వ్యాసాలు వ్రాయ గల దిట్ట. అలుపెరగని వ్యక్తిత్వం. ఒక వైపు కుటుంబ బాధ్యత, మరోవైపు ఉద్యోగ భాద్యత, సెలవురోజుల్లో కూడా ఏదో సామజిక సేవా కార్యక్రమాలలో నిమగ్నత. సంధ్య గారు ఒక మంచి వక్త, ఒక మంచి వ్యక్తి, ఒక బాధ్యత గల ఉద్యోగి, ఒక గాయని, ఒక నాట్య కారిణి, ఒక విద్యా వేత్త, ఒక ఆదర్శ గృహిణి, ఒక మంచి కవియత్రి, ఒక మంచి రచయిత్రి , పేదల పాలిట పెన్నిధి. తన చిరు నవ్వుతో పలకరిస్తూ అందరికి చేదోడు వాదోడుగా నుండే ఆదర్శ మహిళా "ఆణిముత్యం."

తన జీవిత ప్రయాణంలో ఎన్నో అవార్డులు, రివార్డులు, బిరుదులు, ప్రశంసలు సంపాదించున్న ఒక గొప్ప "విజేత". ఆమె అమ్మాయి మంచి నృత్య కళాకారిణి. అబ్బాయి ఇంజనీరింగ్ చదువుతున్నాడు. అబ్బాయి కూడా మంచి గాయకుడు. భర్త గారు మంత్రి రాజు గారు. పేరుకు తగ్గట్టే ఆయన రాజే. ఎందుకంటే ఆయన ప్రోత్సాహం లేనిదే సంధ్య గారు ఇన్ని శిఖరాలను ఎక్కేవారు కరేమో. సంధ్య గారు ఇంకా ఎనో అవార్డులు, రివార్డులు, బిరుదులు,ప్రశంసలు తన జీవితంలో స్వంతం చేసుకోవాలని అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ కోరుకుంటుంది. అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఆమె ఉండుట మాకు గర్వ కారణం.

# RISING STARS OF SISTAKARANAMS



### Master Tanisq Chandra

(From our special correspondent)

Master TANISQ CHANDRA, S/O Sri Subhas Patro of Raipur, Chattisgarh has secured highest marks (94.4%) in CBSE Xth Board Examination from "Holy Hearts Educational Academy" this year. It is to be mentioned here that the entire family of Sri Subhas Patro is highly educated and enlightened family. Sri Subhas Patro's wife and Tanisq's mother Smt Rajeswari Patro is a Post Graduate in Science and is a Teacher by profession. Tanisq is the proud of Sistakarana community. Tanisq is not only a topper in his studies but also a good musician. All India Pravasandra Sistakarana Association sincerely wishes Tanisq a bright future in his life and reach every height of his success.



### Mrs. Kuppili Deepti Patnaik

(Source: Dr.R.Bhima Rao Patnaik,Bhubaneswar (Odisha)

Mrs. Kuppili Deepti Patnaik, W/O Dr. B.N.Patnaik, a Life Member of SISTA KARAN ASSOCIATION, Bhubaneswar has completed her MBA from Ambedkar Institute of Management Studies, Vishakhapatnam. She was working in "Deloitte" before exploring teaching as a profession. She was working as an Assistant Professor in Finance for 8 years at Saraswat Institute of Management and Vigyan Institute of Technology & Management. Her teaching interest includes Financial Management, Financial Markets, Security Analysis and Portfolio Management, & Derivative. She has participated in various seminars and conferences. She has coordinated many events in the institution level. She is currently pursuing her PhD in finance. Along side being a faculty in IIMT, Bhubaneswar she is also Manager Editor of two journals namely, Interscience Management Review and International Journal of Electrical and Electronics Engineering.

All India Pravasandra Sistakarana Association is wishing her every success in life.



# INDEPENDENT INDIA

Ch. Narahari Nath.

The Indian Independence Movement initiated by the great leaders to liberate the country from British. It involved a wide spectrum of Indian political organizations, philosophies, and rebellions between 1857 and India's emergence as an unified nation-state on August 15 of 1947. India developed a class of educated elites whose political organizing sought Indian political rights and representati on. Our leaders led a series of freedom movements between 1918 and 1922 like non-violent campaigns of Civil disobedience, Non Cooperation, Quit India movements etc. under the leadership of Gandhiji.

These initial Civil-disobedience movements soon came to be the driving force that ultimately shaped the cultural, religious, and political unity. The raising of the Indian National Army in 1942 by Subhash Chandra Bose was a unique military campaign to end British rule which ended in the mid-night of 15th August 1947.

We got our own Constitution, written by Dr. Baba Saheb Ambedkarji which came into effect from 26th January,1950. India started developing industrially, technically, socially, politically, educationally economically and improved its international trade and commerce through various five year plans and today our country is in race with other big countries of the world. India has achieved elegant international relations and improved its relationship with neighbouring country like Bangladesh.

The outbreak of Covid 19 has not only devasted the precious lives of many people all over the world but also hit t he world economy adversely. For the last one and half years, the world is facing various problems. The tremors of panic of Covid 19 still exists. India has done extraordinary services to save its citizens by inventing Covid Vaccines, Providing medical advices through various mediums, supplying groceries free of cost for months together to the poor people of our country. Many clubs, Associations temples, various voluntary organisations have come forward and showed its solidarity by helping the Covid positive patients, their families and other poor people of our country providing them help from all ways.

Covid has plundered the social life of mankind. We may expect that India would recover soon from the trauma and come back to its original track.



# THE STALWART OF SISTAKARANA COMMUNITY

Sri. D.R.C.PATNAIK

(Abstracts of the interview of Smt. D.Sunita Rao, Rayagada.)

Shri Dabbeeru Ram Chandra Patnaik, popularly known as "Papaji" was not born with a silver spoon in his mouth. He was born in Patapatnam village, in Srikakulam District (AP) to Late D.Narayana Patnaikand Smt D.Annapurna Patnaik. He studied in Maharaja College, at Parlakhemundi (Odisha) adjacent to Pathapatnam village. He was brought up in the lap of nature. He came from a simple Sista Karana family. After completion of his studies, he joined in Railw ays and finally superannuated from Gorakhpur as CA to General Manager, N.E.Railway.

Sri D.R.C.Patnaik is soft spoken, diligent, self motivated, assiduous and he is leading a simple and disciplined life. Shri Patnaik despite his busy and bustle life, h elped the poor and needy people. He took active part in social welfare activities.

Shri Patnaik always found to be at the helm of affairs of Sista Karana community to which he belongs to, ever since he came to Raipur and settled there permanently. He served Sista Karana Association as its President and participated in many community functions. He also attended community functions, organised in different states at national levels. During his tenure as President, the State Association ascended to var ious heights. He revamped Chattisgarh Sista Karana Association. His regime as President may be called as "the golden age" in the annals of Chattisgarh Sista Karana Association. Sri Patnaik has to shift to Rayagada (Odisha) in the year 2019. His passe d glorious days in Raipur in the company of his friends, welwishers, community people and relatives.

Sri Patnaik is jovial, dedicated, devoted and a disciplined soldier of Sista Karana community. Sri Patnaik has two sons and one daughter and he meticulously fulfilled all his family commitments and obligations with the strong support of his beloved better half who always stood by him in all his endeavours. Sri Patnaik always claims that his family and his community are his strength. He passes most of his time with his grand children now a days.Mr. Patnaik highly admired the formation of All India Pravasandhra Sistakarana Association, involving all intellectuals from different walks of life, settled in different parts of our country and also abroad and said that this solemn effort is a brilliant one to bring all our Sista Karanams under one roof. It is a cardinal step to en sure a vibrant future for the growth of our community and to draw a road map for our next generations.

Mr Patnaik blessed everyone and wished the AIPSKA for a bright future.

AIPSKA is wishing Sri D.R.C.Patnaik a happy, salubrious and long life Sri Patnaik isthe spontaneous source of inspiration for the community.

# అలరించిన ఖరగపూర్ శిష్టకరణ అసోసియేషన్

## ఉగాది వేడుకలు

ఖరగపూర్ శిష్టకరణ అసోసియేషన్ 13.03.2021 వ తేదీన "ఉగాది వేడుకలు" తమ స్థానిక శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఆలయ అలంకరణలతో పాటు, సాంప్రదాయపు పూజలు, అర్చనలు, దీపారాధనలతో, భక్తుల రద్దీతో ఆలయం కళ కళ లాడి పోయింది. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం జరిపించిన సాంస్కృత కార్యక్రమాలతో సహా మ్యాజిక్ కార్యక్రమాలు భక్తులకు విశేషంగా ఆకర్షించాయి. శిష్ట కరణ సభ్యులంతా ఉగాది సందర్భంగా ఒకరినొకరు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేసుకొంటూ సరదాగా ఆ రోజు గడుపుకొన్నారు. శిష్టకరణ అసోసియేషన్ తరపున సుమారు మూడు వందల మందికి ఆ రోజు రాత్రి భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది.

## కార్య క్రమంలో కొన్ని ముఖ్య అంశాలు


















# “UGADI VEDUKALU- Whatsapp Antakshri” of AIPSKA”

On 11th April Sunday, Pre Ugadi, a marvellous initiative was incubated and carved beautifully for all age groups engaging from 9.30 am to 6 pm. It was an event of ease via Whatsapp Antakshari, as long as 8.5 hrs full of fun where people enthusiastically participated looking for more; contrasting to many of the 3 .hour long Zoom meetings where virtual presence becomes important










Now what is WhatsApp Antakshari ? Never heard before ! Antakshari is about songs. This was not just about it. Sky was the limit for participants for scratching their brains to imagine & present in various categories viz. singing, instruments, acting, cooking, dancing, photography, poetry, painting, art, google, etc. Eight different themes were given at every 1 hour for participants to post their submission via video/audio/script through any of the talent categories. First time in the history of AIPSKA, this type of joyful and exciting day was created. An amazing blender of all earlier events was seen through this. Kudos to AIPSKA to receive about 200 entries in a single day from 2 Whatsapp groups. Passive participation of ! more than 100 members with their families definitely calls for a huge round of applause

Thanks to AIPSKA Executive Body that had approved & given free hand to the multi-talented Mr. Shashank from Ahmedabad to explore through his innovative concept of Curtain raiser with releasing of well-timed teasers building curiosity & hence attracting participants. It was brilliantly ideated that pulled the audience instead of pushed. It had a meticulous plan of action & reaction both. Every one proudly congrat-!ulated Shashank who creatively lead the Event team and the participants







| **1. Ganesha Theme** | **2. Old is Gold** | **3. Mango** | **4. Love is in the air** |
|---|---|---|---|
| By Smt Vathsala Rao | By : Smt Jyotsna | By Sri Kamesh Nagumantri | By Sri Rama Krishna Patnaik |







| **5. Comedy** | **6. Mother** | **7. Marriage** | **8. Six Tastes** |
|---|---|---|---|

# MEMOIRS OF SHASHANK

**B.Shashank, A dynamic HR Professional who carries high family values and believes in unity in diversity. Born and Brought up in Raipur Chhattisgarh, Younger son of Shri. Behera Ramesh C. Patnaik and Late B. Leela who are known face among community and a source of inspiration for many including himself. He has showcased his passion in Music by learning Hindustani Classical and participated in various stage events and competitions, He also performed in national platforms like Doordarshan and All India Radio. He was amongst those who got chance sing inform of Dr. APJ Abdul Kalam. He was also part of Bharat Scouts and Guide where achieved higher recognition by President Award from K.R Narayanan and represented India in International Camp held at Thailand. Adventures by mind inclined him to develop sportsmen spirit as he was State Level Badminton player and awarded at interschool competition. Very few people know that he was also Head Boy of his school.**









**He Graduated from Raipur and in pursuit of professional career advancement brought him to Hyderabad where he completed PDGM in Human Resource. Shashank comes with close to 12 years of experience in varies industries including, Consulting, IT, Pharma and FMCG. Within HR Fraternity he is known as one-man army and always thrive for excellence in the given assignments. Some of professional achievements also not limited Best Employee award in all his stints. Currently associated FMCG company and leading HR Function for Sales in Zydus Wellness, His earlier stints were with Cadila Pharma, Dr.Reddys Lab, Semantic Space and McSen Technologies. He married to Smt. B. Rashmi Rani Patnaik and is currently based out of Ahmedabad. He is being active member of AIPSKA and contributed for overall formation to engagement of the community with a sense of inclusion within all community members. AIPSKA acknowledge his efforts and hard work for the development of this community. Here is brief family tree of B.Shashank**





# GOLDEN BIRD

Arti Patnaik
Raipur, Chattisgarh.

Golden morn knocks India
Digital India responded shouldering superpowers
Enhances thus glorified
India
Fragrance of flowers varies
Very Esssence of unity is constant
Communicate in various tongues but laced
with one thought,
Proudly, We design Empowered India,
We are United, We will be united,
Challenges can differ but not deter,
Equipped India Stands hard headed
Strength in being United Security being shielded
Emerging India to enshrine the glorious Mother India,
Oath taken by young and vibrant Indians to ornate
with the Suffix
'GOLDEN BIRD'
Jai Hind



# I LOVE MY INDIA

Mrs. DABBEERU SUNITA RAO,
RAYAGADA.

Himalayas in the North
Indian ocean in the South
Arabian sea in the West
Bay of Bengal in the East.
This is what makes India a great country.
I LOVE MY INDIA
With rich culture, Uncomparable religion,
Beautiful sculptures, full of monuments,
With no country like INDIA...
I LOVE MY INDIA
The people here are hardworking and determined
To give their BEST
People dressed in the latest attire are
Mathematicians and Scientists born in this land
Inventions are done by INDIANS
I LOVE MY INDIA
Hill stations are God's gift, not only
A source of income, but they
Protect us from various intruders.
This is our country INDIA



# बलिदान

जगदीश्वरी पटनायक
रायपुर छत्तीसगढ़

जो शहीद हुए हैं उनकी जरा याद करो कुरबानी.......
त्याग बलिदान से अपना जीवन
खेल रहा है जो दानी।
लड जाता है घायल होकर सरहद पर वीर जवान.......
देश की आन के लिए वह करता
है लहू का बलिदान।
जिसके पृष्ट पृष्ट पर देश की हिफाजत की हो जिम्मेदारी.....
हर संकट मे डटा रहता बनकर
एक प्रचंड तूफान।
भूख,प्यास,निद्रा भूला कर भी
सरहद पर है तैनात....
सबको निश्चिंत रहने का देता है
वो पैगाम।
कर्म भूमी की रक्षा के लिए हरदम
कर्मयोगी है तैयार।
उसके अखंड भुजाओं पर हम सब को करना है अभिमान।
फिर क्यो ना हम दें हर सैनिक को उसके हक का सम्मान।
फिर क्यो ना हम करें लहरा कर तिरंगे से अपने देश का सम्मान।



# "हम भारत वालें हैं"

डी सरोजिनी पटनायक्
रायपुर

देश वाले के आन पे मिटने वाले ।
दुनिया से निराले है ।।
हम भारत वाले है हम, सुनो जी ।
हम भारत वाले है ।।
अपना धर्म है, मानवता का ।
देश ही अपनी आन है।
देश के खातिर जान भी ले लें।।
देश के लिये कुर्बान है।
धरती को माॅ कहने वाले, दुनिया से निराले है।।
हम भारत वाले है सुनोजी , हम भारत वालें है ।
गीता, खुरान, बाईबिल , गुरूवाणी का ज्ञान है।।
इस मिट्टी का तिलक लगाओं, मेरा देश महान् है।
अपने धुन मे रहने वाले, दुनिया से निराले है।
हम भारत वाले है सुनोजी ।
हम भारत वालें है ।
वंदे मातरम् गीत सभी को देश भक्ति सिखलाता है ।।
सारे जहाॅ से अच्छा, हिंदुस्तान हमारा है ।
यह गीत जो गाता है, वही सही देश भक्त है ।
इस धरती पर माता पिता ही दुनिया से निराले है।।
हम भारत वालें है ।
सुनो जी हम भारत वालें है।।

# 75 వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ సంబరాలు 2021



## నా దేశ పతాకం ఎగురు తోంది

దస్విరు ప్రభాకర్
రాయిపూర్

ఆకాశపు అంచులను తాకుతూ

చిరుగాలుల గిలిగింతలకు పులకరిస్తూ పరవశిస్తూ

నా దేశ పతాకం ఎగురుతోంది

చరిత్ర అనంత పుటలలో

స్మృతులను మిగుల్చుకుని

స్వదేశవాసుల స్వాభిమానమై నా దేశ పతాకం ఎగురుతోంది

వయోవృద్ధ కౌమార్య యువ బాల అంతరాలకు అతీతంగా భారతీయుల

ఐక్యత ప్రతీకమై

నా దేశ పతాకం ఎగురుతోంది

జాతి మత కుల వర్ణ భేదాలు

లేక యావత్ప్రపంచానికి

ధర్మ నిరపేక్షితమై

నా దేశ పతాకం ఎగురుతోంది

ఆత్మాభిమానం రెట్టింపై అర్హతల శిఖరాలను తాకి అనంతమైన విలువలను

ఆపాదించుకుని

నా దేశ పతాకం ఎగురుతోంది.



## స్వాతంత్ర దినోత్సవమా జయహో

డింకాడ అనంత ప్రసాద్,
హైదరాబాద్

స్వాతంత్ర దినోత్సవమా జయహో

స్వాతంత్ర దినోత్సవమా జయహో

మన దేశ స్వాతంత్ర్యాన్ని

పరాయి పాలకుల కబంధ హస్తాలనుండి

విడిపించుకొని సాధించాం.

కానీ అదే దేశ స్వాతంత్ర్యాన్ని, మన పాలకుల హస్తాల్లో పెట్టి

నాయకుల నికృష్ట, నిస్సంకోచ, స్వార్థపూరిత తంత్రాలకు

యంత్రంగా మార్చి బలి చేస్తున్నాం.

పరాయి పాలకులను అందరమూ ఏకమై తరిమాం;

మరి నేటి మన ఇంటి దొంగలను తరమడం మన తరమా?

తరమడం - మన తరం అవుతుంది , నేటి తరం - విప్పితే తమ గళం.

ప్రశ్నించాలి అన్యాయాన్ని – నిరంతరం , శ్రమించాలి - అవినీతి లేని సమాజం కోసం.

మన లోని ఆ మార్పు - పాలక దొంగల గుండెల్లో నలుపు

మన స్వాతంత్ర్యాన్ని- బలి చేయక నిలుపు.

అప్పుడే మనం తెచ్చుకున్న స్వాతంత్ర్యానికి గెలుపు.

ఆ శుభ సమయాన ఎలుగెత్తి పాడుదాం - మనం నిరంతరం వందే మాతరం

నా స్వాతంత్ర్య భారత దేశామా జయహో , జయహో.

## " స్వాతంత్ర్య సమర యోధులకు వందనం "




స్వాతంత్ర్య సమర యోధులకు శతకోటి వందనాలు. బ్రిటిష్ నిరంకుశ పాలన నుండి దేశాన్ని విముక్తి పరచి, స్వాతంత్రమనే అమూల్యమైన గౌరవాన్ని సంపాదించి మనకిచ్చిన సమరయోధులకు శిరస్సు వంచి నమస్కరిస్తుంది అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్. తమ కుటుంబాలకు, తన ఆత్మీయులకు విడిచి, దేశ సరిహద్దులలో రాత్రనక, పగలనక, ఎండనక, వాననక, మంచు పర్వతాల అంచులలో నుండి భారత దేశానికి వేయి కండ్లతో

కాపాడుతున్న ఎందరో వీర సైనికులు వారందరికీ పాదాభివందనాలు . దేశ చరిత్రలో మీ పేర్లు సువర్ణాక్షరలతో లిఖియింప బడి ఉంటుంది. మీ సేవలకు, మీరు చేస్తున్న కృషి, త్యాగాలకు దేశం ఎన్నడూ మరువలేదు. దేశ చరిత్రలో మీరు చిరంజీవులుగా మిగిలిపోతారు.

"జైహింద్"



## వజ్రోత్సవ పంద్రాగస్టు

సదాశివుని లక్ష్మణరావు
విశాఖపట్నం


ఎందరో త్యాగధనులు నిరంతరం సలిపిన పోరాటం
తరతరాలూ బాగుండాలని బానిసలుగా గడపకూడదనే
ఏకైక ధ్యేయంతో తెల్లవాడి తుపాకీగుళ్ళకు
తమగుండెలనెదురుపెట్టి పోరాడిన వారెందరో ;
సత్యాగ్రహమనే ఆయుధంలో అహింస అనే మందుగుండు
దట్టించి శాంతియుతసమరం సాగించిన బాపూజీ గురిఫలితం
పంద్రాగస్టు పండగ దినం విశాలభారతావనికి సుదినం
ఇప్పటికి డెబ్బయి ఐదేళ్ళయి వజ్రోత్సవం జరుపుకుంటోంది
స్వాతంత్ర్యపోరాటకాలంలో లేని నేటితరం నాయకులు
పగ్గాలందుకుని దేశాన్ని ప్రగతిబాటను నడుపుచున్నందుకు
అన్నిరంగాలలో అభివృద్ధి చూపుతున్నందుకు
భరతమాత బిడ్డగా స్వేచ్ఛతో, స్వచ్ఛతతో
సచ్ఛీలతతో, సహకారంతో నా స్వేచ్ఛాభారతికి
విధేయతతో నడుచుకుందునని త్రివర్ణపతాక సాక్షిగా
చేస్తున్నా ప్రతిజ్ఞ...
జై హింద్ ...



## ఆషాఢం

గౌరిప్రసాదరావు కరకవలస
విశాఖపట్నం

అందరిబంధువుల ముందు
ఆనందంగా
పెళ్లయింది మొన్ననే
ఆషాడం వచ్చింది నిన్ననే...
ఆషాడం వచ్చిందిఅనగానే
అల్లుడికి గుచ్చింది బాదగానే
పెద్దల నిర్ణయము కదా
ఎడబాటు విదానము వ్యథ
పెళ్లికూతురికి సరదాగా
పెళ్ళికొడుక్కి బాధగా
కన్నవారింటికివధువు ప్రయాణము
ఉన్నఇంట్లోవరుడు మౌనము
చరవాణిలో సంభాషణలుతప్ప
వీడియోకాల్ చూపులే గొప్ప
క్షణమొక యుగంగారోజులు గడుస్తుంటే..
ఎడబాటుకుకంటనీరు తన్నుకొస్తుంటే.
అనుకున్న రోజు వచ్చిందిఆషాడం అంతము
మనసుకుదుట పడుతూ శాంతము
అత్తవారి పిలుపుతో
ప్రయాణం హుషారుతో
అత్తారింట్లో మర్యాదలు
నవదంపతుల ముచ్చట్లు
అత్తారిచ్చిన కట్నము
తిరుగుప్రయాణం సుఖవంతము.
శ్రావణమాసం పూజలు
మొదలయ్యాయి ఖర్చులు.



## త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్యం

వాడాడ చంద్రశేఖరరావు
శ్రీహరిపురం, విశాఖపట్నం

స్వాతంత్ర్య భారత దేశమా
135 కోట్ల ప్రజల ఆశా దీపమా
నీ వెలుగులు మాకు చూపవమ్మా
చీకట్లను తొలగించవమ్మా
ఎందరెందరో మహానుభావులు
త్యాగాల ఫలితమే నీవమ్మా
బడుగుజీవుల కళ్ళల్లోన
వెలుగు రేఖలను నింపవమ్మా
స్వాతంత్ర్యం నాజన్మ హక్కని
ప్రాణాలను అర్పించారు
వారి ఆశలను వమ్ముజేయక
అందరి ఆకలి తీర్చవమ్మా
భారతదేశపు కీర్తి ప్రతిష్టలు
నలదిక్కులకు చాటవమ్మా
అందరు కలసి ఐకమత్యంతో
జీవించేటట్లు చూడమ్మా
భరతమాత నీకు వందనమమ్మా
జాతి పతాకకు జై జై లమ్మా
త్యాగమూర్తులకు వందనమమ్మా
అమరవీరులకు జోహార్లమ్మా



## భరత మాతకు- ముద్దు బిడ్డలు

గండ్రేటి తిరుపతి రావు
విజయవాడ

భరత మాతకు- ముద్దు బిడ్డలు
భరత ఖ్యాతికి - జీవ గడ్డలు
దేశభవితకు- వెలుగులిద్దాం
దేశ ప్రగతికి - చేయి కలుపుతు
సేవ నిరతికి- దేశ ప్రగతికి
రాచ తీవికి- నిలువుటద్దం
జాతి గొప్పది- నీతి గొప్పది
కులము మతములు- ఎన్ని కలసిన
భిన్న మవదిది- మట్టి మహిమది
కాలగర్భము- కలుపుకుంటు
భావి పౌరుల- కళ్ళ గప్పిన
భారతంబున- బ్రతుకగలడా
చీడ పురుగులు- చేరినంతన్
దూరమవుదురు- ధూర్తు లందరు
వేధనలను -తీర్చుకుంటూ
వెలుగు రేఖలు -పంచుకుందామ్
కన్న తల్లి కి- కన్న భూమికి
ఎల్లవేళలు- పాటు పడదామ్
మానవత్వం- వెల్లి విరిసిన
త్యాగధనులకు- కన్న భూమికి
ప్రేమ పంచిన- నీతి మతులకు
వేల కొలదిగ- వందనములు



# స్వాతంత్ర్యం

బలివాడ సాయి సత్యనారాయణ
భీమవరం

స్వాతంత్ర్యం వచ్చింది
స్వరాజ్యం తెచ్చింది
మనందరి ముంగిట
గీత ధవలిమవరిచింది.
దేశమంతటా సంబరాలు
భావకవులకు భాగ్యసిరులు
స్వాతంత్ర్య సమరయోధులకు
నిండు నివాళులు.
స్వాతంత్ర్య గీతాలు.
స్వరాజ్య బావుటాలు.
స్వేచ్ఛావాయువులు.
శాంతిసంకేతాలు.
స్వేచ్ఛాశాంతిని వెన్నెల కాంతిని
దేశ ఖ్యాతిని ప్రపంచ కాంతిలో
రెపరెపలాడుచు
ముందుకు సాగింది
స్వతంత్ర భారతం.
అలుపెరగని పోరాటం
ఎన్నో అశ్రుధారల ఆలయం.

జాతి గౌరవం నిలిపింది
దేశ ఖ్యాతిని పెంచింది
మన స్వాతంత్ర్యం
త్యాగధనుల నిత్య పోరాటం.
రెపరెపలాడే జెండా వెనుకల
తెల్లదొరల నిరంకుశత్వాలు
ఎన్నో మరణ మృదంగాలు
మౌన మతులమూగ పోరాటాలు
ఒక గాంధీ ఒక నెహ్రూ
ఒక ఠాగూర్ ఒక సుభాష్
ఇలా ఎంతోమంది జ్ఞాన సౌరభాలు
నవ జీవన భారత ప్రగతికి
నర జీవన ఆహుతు లెన్నో
స్వాతంత్ర్యం వచ్చింది
74ఏళ్ళు దాటింది
ప్రజాక్షేమం కోరింది
అభివృద్ధే ధ్యేయంగా
ఆశయ సాధనే లక్ష్యంగా



# జయపతాక

టీ. పీ. ఆర్. పట్నాయక్
సిమిలిగూడ

జనగణన మన జయహో
అని జగము మురియగా
గంగా యమున తరంగాలు
పొంగి పొరలగా
పాడిపంట వచ్చదనం తో
పల్లె మురియగా
ప్రగతి రథం గణగణమని
పరుగు తీయగా
ఎర్రకోట బురుజు పై
ఎగిరెనమ్మ జెండా
భరత జాతినికనురెప్పలా
కాపాడె అండ !!
స్వాతంత్ర్యపు కలలు ఫలం
త్యాగధనుల త్యాగ ఫలం
వీర జవాన్ల ధైర్యం
రైతన్నల శ్రమ ఫలితం
మన దేశపు సౌభాగ్యం
మురిసి మురిసి ఎగెసెను
మువ్వన్నెల జెండా
ఖండ ఖండంతరాలు
భారత కీర్తి నిండా



# దేశభక్తి గేయం

కుప్పిలి భీమేశ్వరరావు
విశాఖపట్నం

ఎగురుతోంది ఎగురుతోంది
మువ్వన్నెల జెండా
మన జాతికి చిహ్నమై ఆకాశం నిండా (ఎగురు)
విశ్వంలో మన కీర్తిని చాటి చెప్పు జెండా
వినువీధిలో విహంగమై ఎగురుతోంది మదినిండా
వందేమాతరం వందేమాతరం
వందేమాతరం వందేమాతరం (ఎగురు)
బంగరుభవితకుగుర్తుగ ఎగిరేటి మన జెండా
ప్రగతి బాట చూపుతుంది గగనంలోమనకండ
వందేమాతరం వందేమాతరం (ఎగురు)
ఎవరెస్ట్ శిఖరాన ఎగిరి నట్టి మన జెండా
ఢిల్లీకోట న రెపరెపలాడిన జాతీయ జెండా
వందేమాతరం వందేమాతరం
వందేమాతరం వందేమాతరం ( ఎగురు)
భరతమాత కరములలో నిలిచెను మన జెండా
భారతీయ హృ దయాల్లో నిలిచిను వో ఎజెండా
వందేమాతరం వందేమాతరం
వందేమాతరం వందేమాతర ( ఎగురు)



# విశ్వ గురువు

వాడాడ ఉమామహేశ్వర్ రావు,
ఖరగపూర్

జేజేలు జేజేలు భారత మాతకు జేజేలు,
జేజేలు జేజేలు బంగరు భూమికి జేజేలు,
జీవనదులు పుట్టిన ఈ పవిత్ర భూమి,
నాల్గు వేదములు పుట్టిన వేద భూమి,
దేవతలు అవతరించు దివ్య భూమి,
మహా కావ్యాలు పుట్టిన పుణ్య భూమి,
మహా కవులు పుట్టిన కావ్య భూమి,
మహా పురుషులు పుట్టిన కర్మ భూమి,
మహా ఋషులు పుట్టిన ధన్య భూమి,
గీతోపదేశం చేసిన ఈ పునీత భూమి.
ఉపనిషత్తులు బోధించు పావన భూమి,
యాగాలకు, త్యాగాలకు పెట్టిన పేరు,
గొప్ప మతాలు పుట్టిన భారత దేశం,
ప్రపంచానికి పంచెను, శాంతి సందేశం,
మత సామరస్యం మెండుగ నున్న దేశం,
అపురూపమైనది, మన భారత దేశం.
మన సుసంస్కృతి, సంప్రదాయాలను,
అనుసరించుచున్నవి, ప్రపంచ దేశాలు,
అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నది,
భవిష్యత్తులో నిలుచును భారత దేశం ,
ఈ విశాల విశ్వానికే " విశ్వ గురువుగా".
జేజేలు జేజేలు భారత మాతకు జేజేలు
జేజేలు జేజేలు బంగరు భూమికి జేజేలు .



## నవ భారత నిర్మాణం

సమతా శ్రీనివాస్, భిలాయ్

పసిప్రాయపు ఒడిదుడుకులను ఓడగొట్టి..

మహనీయుల త్యాగధనం మూటగట్టి..

అడుగుఅడుగు కలుపుకుంటూ పరుగుపెట్టి..

డెబ్బయ్యోవడిలో పడిన భరతావని..

వన్నె తరగని త్రివర్ణపతాకం..

మరుగున పడనీయని రూపశిల్పి..

శ్రీ పింగళి వెంకయ్య జ్ఞాపకం..

విభిన్న కళాసంస్కృతీ సాంప్రదాయాల దర్పణం..

పృధ్వినంత ఆవహించిన భరతభూమి సుగంధం..

నింగినంటిన సంరంభం..

నవభారత నిర్మాణం..

భరతజాతికదే గర్వకారణం..



## ధరణి కన్న సూర్యుడు

పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్ ,
హైదరాబాద్

కళ్లు ఎరుపెక్కి నరాలు విప్లవ నాదంతో
పిడికిలి బిగిస్తుంటే మస్తిష్కపు మాంత్రికతను
మనసుతో మంత్రం వేసి శాంతి బాటలో
చిరునవ్వుతో అగ్ని పర్వతం పేల్చిన మహా మనీషి బాపూ
భరతమాత గొంతు నుండి ఆర్తనాదాలు తెగి పడుతుంటే
చూడలేని పుత్రుల ఆవేశానికి మౌన మెరుపులద్ది
అదే గొంతులో అమృతం పోసిన మాననీయుడు మన బాపూ
తెల్ల దొరల కొవ్వుతో స్వతంత్ర స్ఫూర్తి దీపాన్ని వెలిగించి
తల్లి దాస్య విముక్తి చేసి పచ్చని గాజులు తొడిగిన్పి
పేరస్టపు సొగసు లిచ్చి తల్లి ఋణం తీర్చిన స్మరణీయుడు
మన బాపూ..... నిత్య స్మరణీయుడు మన బాపూ....
వివేకాన్ని తూర్పున నిలబెట్టి బ్రిటిషు తోలు తూర్పార బెట్టి
సత్యాన్ని ధృవ తారగ నిల్పో బెట్టి బానిసత్వాన్ని పక్కకు నెట్టి
లోకానికి సత్య దీప్తి ప్రసాదించిన ధరణి పైన సూర్యుడు
మన బాపూ....

SISTAKARANAM LEKHA

The News Magazine of the Sistakaranam Community

**Congratulations "LEKHA TEAM" on the successful completion of your one year's journey covering every news of Sista Karana Community and embellishing your News Letter with luminous articles, interviews and high lighting the Community activities of all States and make it more elegant and decent.**

**All India Pravasandra Sistakarana Association wishes LEKHA TEAM to ascend to new heights of Success in the colourful days to come.**



**AIPSKA**

# 75 వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ సంబరాలు 2021



## "గురుః దేవోభవ"


కుదమ తిరుమలరావు
రాజాం


పరాశర మహర్షి, సత్యవతుల- త్రిమూర్త్యాత్మక సన్మార్గజ్యోతగు తనయుడు
వశిష్ఠుని మునిమనవడై- సమాజాన శాంతిధామాన్నేర్పర్చిన మహిమాన్వితుడు
శక్తిమహాముని మనవడై -
ధ్యానశక్తి ప్రాశస్త్యమందించు భగవత్ సమానుడు
శుకమహర్షికి తండ్రియై- మనకు ఇతరులు చేయకూడనిది, మనం ఇతరులకు
చేయరాదని సందేశమిచ్చిన వేదవ్యాసుడు గోవిందుడు, గురువులలో- గొప్పవాడెవరు
గోవిందుడున్నాడని తెల్పిన గురువే ఘనుడని- పిలువునిచ్చారు భక్తకబీరు
అదీ, శిష్యులకు శ్రమతోనే సంపదని నేర్పి-
జీవన్ముక్తి నందించేటి గురువు ఘనత
అత్యుత్తమ త్రికరణశుద్ధియైన బోధనతో -
మోక్షప్రాప్తి నిచ్చేటిదా చరిత
ప్రశస్తమైన కీలక పాత్రధారిగా ఈ సద్గురువు -
కార్యోన్ముఖుల్నిగా తీర్చిదిద్దేటి
పాఠశాల సన్నిధి
ప్రగతి జగతినందించే ఈ జగద్గురువు - రాళ్ళను సైతం శిల్పంగా మలచగల
పాశ్చాంశాల పెన్నిధి ఆషాఢమాసాన వచ్చే పౌర్ణమియే వ్యాస జయంతియై-
వ్యాస పూర్ణిమ గా జరుపుకుంటున్నాము నేడు
ఆదిగురువుగా శ్రీమన్నారాయణునిగా ధ్యానశక్తి ప్రదాతగా -
నిలిచేటి జ్ఞానసంపన్నుడీ వ్యాసుడు
ఋగ్ వేదాన్ని పైలుడనే శిష్యునికిచ్చి- ప్రబోధించమంటూ
యజుర్ వేదాన్ని వైశంపాయనుడనే శిష్యునికిచ్చి-
చైతన్యపర్చమంటూ
సామ వేదాన్ని జైమినినే శిష్యునికిచ్చి- నేర్పమంటూ
అథర్వణ వేదాన్ని సుమంతుడనే శిష్యునికిచ్చి- ఉత్తేజపర్చమంటూ
వేదవిభజనతో వేదవ్యాసుడై- సర్వజనకోటికి సంక్షిప్తీకరించారు నేనున్నానంటూ
వినుతికెక్కింది సామాన్యుల చెంతకి వేదాల్ని చేర్చేటి- ఘనకీర్తి వ్యాసమహర్షికే దక్కిందంటూ
ఆపద్బాంధవగు శుక్తిమతి నదీతీరాన చేది రాజ్యాన వెలసి- బ్రహ్మ , విష్ణు మహేశ్వరుల
సృష్టి, వ్యాప్తి, జ్ఞానాలవైపు పయనించిందా వ్యాసుని త్రోవ
విశ్వజనీనమగు గుండెచప్పుడై
యుగయుగాలకూ- నిత్య స్మరణ నినాదమైంది
"గురుదేవోభవ"



## వజ్రోత్సవ భారతం


జి వి చంద్రబాబు
హైద్రాబాద్


మువ్వన్నెల రెపరెపలు
త్యాగమూర్తుల ఆశలు
నాయకుల ఆకాంక్షలు
దేశభక్తి దీవెనలు
నాటి పరతంత్రమంతమై
నేటి స్వాతంత్ర్యము సిద్ధించెను..
సాటిలేని రాజ్యాంగం రాగా
గణతంత్ర రాజ్యం ప్రాప్తించెను....
మువ్వన్నెలజెండా మనది
త్యాగధనులకు ప్రతీకఇది
మువ్వన్నెలపతాకమిది
త్యాగధనులఆత్మనే ఇది
భారతీయులఅస్తిత్వమే
త్రివర్ణపతాకములోనే వుంది
భరతమాతగౌరవము
త్రివర్ణపతాకంలోనే వుంది
మువ్వన్నెలతో ముచ్చటగా
ఎగురుతోంది జాతీయ జెండా
నవ్వడులతో చప్పట్లతో
స్వేచ్ఛా ఊపిరే మనసు నిండా..
ఆకుపచ్చ సశ్యశ్యామలం
తెలుపే శాంతికి చిహ్నం కదా
బాకులు గుండెల్లో దిగిన
త్యాగమే కాషాయరంగు గదా...
వజ్రోత్సవాల సంబరాల తో
అగ్రగామిగ నిలిచి అవతరించిన రోజు!
భారత దేశంలో ప్రజలందరము కలసి!
వజ్రోత్సవ వేడుకలను ఘనముగ జరుపుదాము!

# 75 వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ సంబరాలు 2021



## రాగాల పల్లకిలో కోయిలమ్మ

బలివాడ సత్యారావు
విశాఖపట్నం

రాగాల పల్లకిలో కోయిలమ్మ
ప్రణాళికలు పరుగులో భారతమా!
ప్రపంచానికి నీవు దిక్సూచిగా
అరుణకిరణాల వెలుగులుచిమ్మగ
బాషలు వేరైన ప్రేమ భారతావని దిశగ
ప్రాంతాలు వేరైన మనభారతం ఒకటేనన్న సందేశంతో
ఏ దేశమేగినా ఎందుకాలిడిన
పొగడరా! నీతల్లి భూమిభారతిని ఓ కవివలుకులు సాక్షిగా
జన్మించిన నా మాతృభూమి
ఋణం తీర్చుకోవాలని!
మన జెండా మువ్వన్నెల రెవరెవలు
మన భారతం ఎగురుతున్న
తరుణం లో
స్వార్థరాజకీయాలకు
స్వస్తి చెప్పి
మళ్లీ మనలో మనకే
స్వాతంత్ర్య దినోత్సవం
రావాలని
బ్రిటిష్ పాలకుల చెరనుండి
స్వేచ్ఛగా బతకాలని
ఎందరో త్యాగమూర్తుల
ఫలాలు అందించి
దైవసమానులైనారు
మన కర్మభూమి సాక్షిగ
వారందరికి నివాళులు
అర్పిస్తూ!
ప్రపంచపటాన మన జెండా
కనువిందై కనువిప్పై భారతావని విదేశాలకు
మార్గదర్శకం కావాలని
సామాన్యుడి గా ఆకాంక్ష



## స్వాతంత్ర దినోత్సవం

డి. రమా సత్య దేవి
దుర్గాపూర్

వచ్చింది వచ్చింది స్వాతం దినోత్సవం
తెచ్చింది తెచ్చింది ఆనందోత్సవం.
ఎగిరింది ఎగిరింది మువ్వన్నె జెండా,
విజయ పతాకం పై ధర్మ సంకేతం నిండా,
విజ్ఞాన వీధుల్లో వైద్య సాధనలో విజయమొంది
రోగాలు, భాధలు, వేదనలు నుండి విముక్తి పొంది
సరిహద్దు దేశాల దాడి చేయంగ ధైర్యంగా పోరాడి
తరిమి కొట్టంగ, ఆత్మ గౌరవం, వీరత్వం, పౌరశత్వం,
పోతపోసుకొన్న పౌరులారా. పదండి ముందుకు పదండి.
గాంధీ, నెహ్రూ, తిలక్, నౌరోజీలు పిలుపులు అందుకొని
పదండి ముందుకు పదండి పోదాం.
పదం కలుపుతూ కదం కదుపుతూ....
చైయ్యెత్తి జై కొట్టు స్వాతంత్ర పౌరుడా.
ఎలుగెత్తి పాడరా. భరతమాత ఘనత .
పచ్చని పంటలు ఆధ్యాత్మికతను,
శాంతిని, బోధించు దర్మభూమి మనది.
శాంతిపావురం ఆకాశ వీధుల్లో హాయిగా
ఎగురవేద్దాం. పాడి పంటలతో, పచ్చని పైట
రెవ రెవ ఎగురంగ మా భరతమాత చిరునవ్వులు ముత్యమై మెరవంగ,
అమ్మ పాదాలకు ప్రణమిల్లి వందనంగా
వందేమాతరం గీతం పాడుదాం,
జయ జయ ధ్వనులతో జనగణ మన పాడుదాం.
జై స్వాతంత్ర భారత్ కి జై!!!



## ప్రతీక

పి. ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి
బొబ్బిలి

[అంశం: రామప్ప]

ఈ నల్లని రాలలో ఏ కన్నులు దాగేనో

ములుగు జిల్లా వాసులకు అక్కున చేర్చుకుని ...

వెంకటాపురం గ్రామ ప్రజలు గుండెల్లో పెట్టుకుని...

రేచర్ల రుద్రుడు మదిలో పెట్టుకొని..

ఈ నల్లని రాలలో ఏ కన్నులు దాగెనో...

ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు చేసుకొని..

యునెస్కో వరల్డ్ ఆమోదం పొంది...

కళావైభవానికి కీర్తి తెచ్చిపెట్టి..

రుద్రదేవుడు పాలిస్తున్న కాలములో..

దేవరాజు గణపతి అండగా ఉంటూ..

ఆలయములో శివ తాండవం చేస్తూ..

రామకృష్ణ పేరిణి శివతాండవం చేసి..

రామప్ప దేవాలయం రాళ్ళల్లో పూలు

పూయించగా...

కాకతీయ శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది.



## అంతరంగ వేదన యువతులలొ జోరు

హరిబాబు బలివాడ
విశాఖపట్నం

ఆధునికత ఉట్టి పడేదే యువత

అప్పుడే ఎగసే యవ్వనాల హోరు

అటుపై సినిమా జోరు

అడుగడుగునా ప్రేమ పాఠాలు

యువతులలో రగులుతు న్న

ఉద్వేగాలు(భావోద్వేగాలు )

ఊరికే ఊరకని వయసు

ఊరుకుతున్న వ్యామోహం

అవగాహనా లేని భవిష్యత్

మనసు లోని ఊహల పోరు

ఇదే ప్రేమేననిభ్రాంతి

అందుకే యువతి వేస్తుంది తప్పటడగు


అనుకూలంగా మారుతుంది ఫ్యాషన్ ప్రపంచం

అందుకే యువతరం లొ అలజడి

ప్రేమకై కుర్రకారు పోకడలు

ప్రేమ మైకం లొ యూవతలలొ ఘర్షణ అందుకే

ప్రభలుతున్నది ఈ ఉన్మాదం



## భారతభూమి

డబ్బీరు గోవింద రావు
శ్రీకాకుళం

స్వాతంత్ర్యపు ఫలాలను అనుభవిస్తిమి
సహజమైన అభివృద్ధిని చూపియుంటిమి
ఆంగ్లేయుల పాలనలో అణగారి పోయితిమి
అశువులబాసిననేతల ఆశయాలుతీర్చితిమి
స్వావలంబనమ్ము తోడ ప్రగతిని సాధించితిమి
పరస్పరంసాకరించి సాంత్వనమ్ము పొందితిమి
భిన్నజాతి మతాలతో మురిసే మన భరతభూమి
చతుర్వేదములతోను విరబూసిన పుణ్య భూమి
జీవనదీ జలాలతో పులకించిన పుడమి తల్లి
ప్రపంచమే గర్వించిన ప్రతిభ శీలి కల్పవల్లి




## ఎగురుతుంది జాతీయ జెండా

జి.విజయకుమారి
పుణె

ఎగురుతుంది జాతీయ జెండా
త్యాగానికి ,ధైర్యానికి ,శాంతికి
ప్రతీకగా
దేశ ఖ్యాతి ప్రభవించేలా
దేశోన్నతిహిమశిఖరమంతైతే
పవిత్రతత్రివేణిసంగమమంత
దేశప్రగతకర్షుతగిలే
కలుపు మొక్కలవంటి దుష్ట శక్తులను
ఏరిపారవేసినచో
దేశం పూలవనమై విరిసింను
దేశాభివృద్ధికి తోడ్పడే
భావిపౌరులు కావాలి దేశభక్తులై

అన్నపూర్ణగా ,కళామతల్లి గా
విలసిల్లే భరతమాతకు జేజేలు
స్వతంత్ర్య పోరాటంలో
ప్రాణాలర్పించిన సమరయోధులకు
వందనాలు
వందేమాతరం





## స్వాతంత్ర్యం

కుప్పిలి రాజేశ్వరి పట్నాయక్
విజయనగరం

స్వాతంత్రం వచ్చింది. సంబరాలు తెచ్చింది.
అంబరానికి అంటేలా సంబరాలు చేసాము.
అందరముఒక్కటే అని ఎంతో మురిసిపోయాము
ఎందరో మహానుభావుల త్యాగఫలం ఇది.
అందరికీ హక్కని ఆశించాము.
ధనిక వర్గానికే హక్కని,
దుర్మార్గాల రాజ్యం అవుతుందని ఊహించలేదు.
మా భారతదేశం మాకు పెన్నిధి.
ఎందరో త్యాగధనుల ఊపిరిది.
మంచుకొండ మణి కిరీటం మన భారతమాతకి.
ఎన్నో దేశాలు కళ్ళు తెరవక ముందే
మన దేశములో విజ్ఞాన కిరణాలు విలువైనాయి.
కుళ్లురాజకీయం చేత కబలించబడుతుంది.
మంచిని గౌరవించడం మరిచిపోయారు.
మారణాయుద్ధాలు చేస్తున్నారు.
సస్యశ్యామల మైన మన దేశం,
కాలుష్య కోరల నుండి,
కల్మష మైన మనుషుల నుండి,
ఎవరు కాపాడుతారు?
బోసి నవ్వుల ఋజ్జాయిలు,
పసిడిమనసులపసిపాపలు కాపాడాలి.
నేటి బాలలే రేపటి పౌరులుకదా